వివక్షతను వ్యతిరేకించి.. నిష్పాక్షికతను పెంపొందించి..

పులుల సంరక్షణలో సోలిగా తెగ

- ఇటీవల భారత ప్రధానమంత్రి మన్ కీ బాత్ 119వ ఎడిషన్‌లో బిలిగిరి రంగ స్వామి టెంపుల్ (BRT) టైగర్ రిజర్వ్ లోని సోలిగా తెగ ప్రజలు పులుల సంరక్షణకు చేస్తున్న సహకారాన్ని ప్రశంసించారు.

సోలిగా తెగ ప్రజలు

- వీళ్లు చామరాజనగర్ జిల్లాలోని బిలిగిరి రంగన హిల్స్, మాలె మహదేశ్వర హిల్స్ సమీపంలో నివసిస్తున్నారు.
- సోలిగా అంటే చిల్డ్రన్ ఆఫ్ బ్యాంబూ అని అర్థం. అంటే వీళ్లు ప్రకృతిలోనే జీవిస్తారు. వీళ్లు ప్రకృతి నుంచే పుట్టారని, అడవులతో తమకు లోతైన సంబంధాలు ఉన్నాయని నమ్ముతారు.
- దేశంలోనే టైగర్ రిజర్వ్ (బిలిగిరి రంగ స్వామి టెంపుల్ టైగర్ రిజర్వ్)లో నివసించడానికి అధికారిక హక్కులు పొందిన మొదటి తెగ ఇదే.
- 2011 నాటికి కర్ణాటకలో 33,871 మంది, తమిళనాడులో 5,965 మంది సోలిగా తెగ ప్రజలు ఉన్నారు.
- వీళ్లు షోలగ (ద్రావిడ భాష), కన్నడ, తమిళం మాట్లాడతారు.

జీవనోపాధి: సంప్రదాయకంగా పోడు వ్యవసాయం చేస్తారు, అటవీ ఉత్పత్తుల సేకరణ.

- అడవి నుంచి సేకరించిన ఆహార ఉత్పత్తులు, తేనే వీళ్ల ప్రధాన ఆహారం.

సోలిగా తెగ ప్రజల సాంస్కృతిక పద్ధతులు:

- సోలిగా తెగ ప్రజలు పులులను పవిత్ర జీవులుగా ఆరాధిస్తారు. వారు పులిని దొడ్డ నాయి (బిగ్ డాగ్) అని పిలుస్తారు.

బిలిగిరి రంగనాథస్వామి ఆలయం (BRT) టైగర్ రిజర్వ్ గురించి:

- కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో ఉంది. ఇది పశ్చిమ, తూర్పు కనుమల సంగమం వద్ద ఉంది.
- బిలిగిరి అంటే తెల్లటి రాతి కొండ అని అర్థం. కొండలు తరచుగా తెల్లటి పొగ మంచు, వెండి మేఘాలతో కప్పబడి ఉంటాయి.
- ఈ టైగర్ రిజర్వ్‌లో విష్ణువు (రంగస్వామి) ఆలయం ఉంది.
- బీఆర్టీ టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య: నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) నివేదిక ప్రకారం 2014లో 69 పులులు ఉండగా, 2018 నాటికి 86కు పెరిగాయి. అయితే, 2022లో ఈ సంఖ్య క్షీణించింది.

యూనివర్సల్ పెన్షన్ స్కీం

- అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు, వ్యాపారులు, గృహిణులకు ఆర్థిక భరోసానిచ్చేందుకు ''యూనివర్సల్ పెన్షన్ స్కీమ్ ను త్వరలో కేంద్ర ప్రభుత్వం తీసుకురానుంది.
- దేశంలోని 60 ఏండ్లు పైబడిన వారందరికీ నిర్ణీత వ్యవధుల్లో నిర్ణీత మొత్తాన్ని పింఛన్‌గా అందించే పథకాన్నే యూనివర్సల్ పెన్షన్ స్కీమ్(యూపీఎస్)గా పిలుస్తున్నారు.
- ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) ఈ స్కీమ్ విధివిధానాలపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది, త్వరలోనే దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుంది.

అర్హులెవరు?

- 18 ఏండ్లు పైబడిన వారందరూ ఈ స్కీమ్‌కు అర్హులే.

కరెంట్ అఫైర్స్

ముఖ్యంగా పింఛన్ సౌకర్యంలేని అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు, వ్యాపారులు, గృహిణులు, స్వయం ఉపాధి పొందేవారు.

- ఈ స్కీమ్‌లో చేరేవారు విడతల వారీగా కొంత డబ్బును చెల్లించాల్సి ఉంటుంది. ఖాతాదారులు కట్టే సొమ్ముకు సమానమైన మొత్తాన్ని అటు ప్రభుత్వం కూడా జమ చేస్తుంది. అలా 60 ఏండ్లు దాటిన తర్వాత పింఛన్ డబ్బులు సబ్‌స్క్రైబర్లకు అందుతాయి.

ఒకే గొడుగు కింద

- వ్యాపారులు, స్వయం ఉపాధి పొందే వారి కోసం ప్రభుత్వం ఇప్పటికే నేషనల్ పెన్షన్ స్కీమ్ ఫర్ ట్రేడర్స్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయ్‌డ్ (ఎన్పీఎస్-ట్రేడర్స్), పీఎం శ్రమ్ యోగి మాన్‌ధన్ యోజన (పీఎం-ఎస్‌వైఎం) పేరిట కొన్ని పింఛన్ పథకాలను అమలుచేస్తోంది. ఇప్పుడు ఎన్పీఎస్-ట్రేడర్స్, పీఎం-ఎస్‌వైఎం స్కీమ్‌లను కలిపి మొత్తంగా అన్నింటినీ యూపీఎస్ మెగా స్కీమ్ గొడుగు కిందకు తీసుకురావాలని కేంద్రం యోచిస్తుంది.

సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలల నిబంధనలు సడలింపు

- సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) తన పాఠశాలల అనుబంధానికి సంబంధించిన నిబంధనలను తాజాగా సడలించింది.
- ఇకపై సీబీఎస్ఈ పాఠశాలలు అదే పేరు, గుర్తింపు సంఖ్యతో అనుబంధ శాఖలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించింది. అయితే, ప్రధాన పాఠశాలతోపాటు వాటి అనుబంధ శాఖ పాఠశాలలు కూడా భౌతిక, విద్యాపరమైన మౌలిక సదుపాయాలు కలిగి ఉండాలి.
- ప్రధాన పాఠశాలలు 6 నుంచి 12 తరగతుల వరకు నిర్వహిస్తే దాని అనుబంధ శాఖలు పూర్వ ప్రాథమిక (ప్రీ ప్రైమరీ) నుంచి 5వ తరగతి(గ్రేడ్) వరకు తరగతులను నిర్వహించాల్సి ఉంటుంది. ప్రధాన, శాఖ పాఠశాలలు రెండూ ఒకే నిర్వహణ, యాజమాన్యాలను, ఒకే రకమైన పరిపాలన, విద్యాపరమైన అంశాలను కలిగి ఉంటాయి.
- రెండింటికీ కలిపి ఉమ్మడి వెబ్‌సైట్ ఉంటుందని, వెబ్‌సైట్‌లో శాఖ పాఠశాలకు సంబంధించిన విభాగాలు ఉంటాయి.
- విద్యార్థుల అడ్మిషన్ నంబర్స్ ప్రధాన, అనుబంధ శాఖల పాఠశాలలకు వేరువేరుగా ఉండబోవని, సాధారణంగా ఆరో తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థి ప్రవేశ సంఖ్య అంతకుముందు అనుబంధ పాఠశాలలో నమోదైనదే ఉంటుంది.

- రెండు పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది వేర్వేరుగా ఉంటారని, ప్రధాన పాఠశాలలే అనుబంధ పాఠశాలల్లో బోధించే వారికి వేతనాలు ఇస్తాయి.

తొలి NASM-SR పరీక్ష విజయవంతం

- రక్షణ పరిశోధన & అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), భారత నావికాదళం ఫిబ్రవరి 25న చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ITR) నుంచి భారత్‌లో తయారు చేసిన మొదటి నేవల్ యాంటీ-షిప్ క్షిపణి (NASM-SR)ని విజయవంతంగా పరీక్షించాయి.
- ఈ క్షిపణిని డీఆర్‌డీఓ రీసెర్చ్ సెంటర్ ఇమారత్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీ, హై ఎనర్జీ మెటీరియల్స్ రీసెర్చ్ ల్యాబొరేటరీ, టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ ల్యాబొరేటరీ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి.
- ఇండియన్ నేవల్ సీ కింగ్ హెలికాప్టర్ నుంచి ఈ ప్రయోగం జరగగా ఈ మిసైల్ తన లక్ష్యాలన్నింటినీ ఛేదించింది. ఈ ప్రయోగంలో క్షిపణి ఏ శత్రు నావికా దళంపై సమర్థవంతంగా దాడి చేయగల సామర్థ్యాన్ని నిరూపించింది.
- ఈ క్షిపణి అత్యంత ప్రత్యేక లక్షణాల్లో ఒకటి మ్యాన్-ఇన్-లూప్ ఫీచర్ కీలకమైంది. ఈ ఫీచర్‌తో పైలట్ మొత్తం విమానంలో క్షిపణిని నియంత్రించొచ్చు.
- ఈ క్షిపణి మిడ్‌కోర్స్ గైడెన్స్ కోసం స్వదేశీ ఫైబర్ ఆప్టిక్ గైరోస్కోప్ ఆధారిత INS, రేడియో అల్టిమీటర్, ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్ మాడ్యూల్, ఏరోడైనమిక్, జెట్ వేవ్ కంట్రోల్ కోసం ఎలక్ట్రో-మెకానికల్ యాక్యుయేటర్లు, థర్మల్ బ్యాటరీలు, PCB వార్‌హెడ్స్‌ను, ఇన్-లైన్ ఎజెక్టబుల్ బూస్టర్, లాంగ్-బర్న్ సస్టైనర్‌తో సాలిడ్ ప్రొపల్షన్‌ను ఉపయోగిస్తుంది.



జీరో డిస్క్రిమినేషన్ డే

- మనుషుల్లో జాతి, లింగం, లైంగికత, వయస్సు, మతం, వైకల్యం అనేవి అడ్డుగోడలు కాదని, మనుషులంతా సమానమనే భావనను తెలియజేసేందుకు జీరో డిస్క్రిమినేషన్ డేను UNAIDS డైరెక్టర్ మిచెల్ సిడిబే ఆలోచన మేరకు 2014 నుంచి ఏటా ప్రపంచవ్యాప్తంగా మార్చి 1న ఐక్యరాజ్యసమితిచే నిర్వహిస్తుంది.

ఈ సంవత్సరం థీమ్: We stand together

ప్రధానోద్దేశం:

- సమ్మిళితం, సమానత్వం శాంతిని ప్రోత్సహించడం, ప్రపంచవ్యాప్తంగా వివక్ష ప్రభావం గురించి అవగాహన పెంచడం.
- జాతి, లింగ, లైంగికత, వయస్సు, మతం, వైకల్యం పట్ల చూపించే వివక్షను తొలగించడం.

జీరో డిస్క్రిమినేషన్ డే ప్రాముఖ్యత:

- జెండర్, వయస్సు, లైంగికత, జాతి లేదా హెచ్ఐవీ స్థితితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిలో సమానత్వం, నిష్పాక్షికతను పెంపొందించడం.
- ఈ రోజు ప్రజలు అన్ని రకాలుగా వివక్షకు వ్యతిరేకంగా నిలబడాలని ప్రోత్సహిస్తుంది.
- అనేక సంఘటనల ద్వారా అవగాహన పెంచడానికి, సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా ప్రచారాలు జరుగుతున్నాయి.

జీరో డిస్క్రిమినేషన్ క్యాంపెయిన్:

- వివక్షకు గురైన వ్యక్తులు, సంఘాలు, సమాజాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది మానవ హక్కులను ఉల్లంఘిస్తుంది, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అడ్డంకులు సృష్టిస్తుంది, పేదరికం, అసమానతలను శాశ్వతం చేస్తుంది.
- దీన్ని రూపుమాపేందుకు ఐక్యరాజ్యసమితి 2013లో జీరో డిస్క్రిమినేషన్ క్యాంపెయిన్‌ను ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి ఈ రోజు వరకు ఉద్యమంలా ప్రపంచవ్యాప్తంగా ఊపందుకుంది. వివక్షపై అవగాహన పెంచడంపై ఈ ప్రచారం దృష్టి సారిస్తుంది. హ్యూమన్ ఇమ్యూనో డెఫిషియన్సీ వైరస్ (హెచ్ఐవీ), అక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోమ్ (ఎయిడ్స్) పై ఐక్యరాజ్యసమితి 1996 లో సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమమే జాయింట్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాం ఆన్ HIV/AIDS (UNAIDS).
- ప్రపంచవ్యాప్తంగా HIV/AIDS మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రయత్నాలకు నాయకత్వం వహించే, సమన్వయం చేసే ప్రపంచవ్యాప్త సంస్థ.
- 2030 నాటికల్లా AIDS మహమ్మారిని రూపుమాపాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఆదిత్య ఎల్ 1 తొలి సౌర జ్వాల ఫొటో

- సూర్యుడిపై లోతైన పరిశోధనల కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 లోని సోలార్ అల్ట్రావయోలెట్ ఇమేజింగ్ టెలిస్కోపు (సూట్) అనే పరికరం దిగువ సౌర వాతావరణంలో సౌర జ్వాల 'కెర్నల్' మొదటి ఫొటోను తొలి సారిగా తీసి భూమికి పంపించింది.
- ఈ సౌర జ్వాల ఎక్స్ 6.3 తరగతి సౌర జ్వాల అని, అత్యంత తీవ్రమైన విస్ఫోటనాల జాబితాలో ఇది చేరిందని శాస్త్రవేత్తలు వివరించారు. ఇది సూర్యుని పేలుడు కార్యకలాపాలను, భూమిపై వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి ఇస్రోకు సహాయపడుతుంది.

సౌర జ్వాలల ప్రభావం

- సూర్యుని అయస్కాంత శక్తి విస్ఫోటనం చెందినప్పుడు ఒక్కసారిగా శక్తి విడుదల కావడాన్ని సౌరజ్వాలలు (సోలార్ ఫ్లేర్స్) గా పేర్కొంటారు. ఇవి రేడియో కమ్యూనికేషన్లు, కక్ష్యలో ఉపగ్రహ కార్యకలాపాల పై, నావిగేషన్ సంకేతాలతో పాటు ఒక్కోసారి విద్యుత్ గ్రిడ్‌లకు అవరోధం కలిగిస్తాయి. తత్ఫలితంగా విమానాలు, వ్యోమనౌకలు, వ్యోమగాములకూ ముప్పు ఏర్పడే అవకాశం ఉంది.

ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం:

- ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని 2023 సెప్టెంబర్ 2న ఇస్రో సూర్యుని ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు ప్రయోగించింది.
- ఆదిత్య-L1 సూర్యుడిని అధ్యయనం చేయడానికి భారత దేశం చేపట్టిన తొలి అంతరిక్ష యాత్ర ఇది. ఇస్రో ఆదిత్య ఎల్1ను ఎలాంటి అడ్డంకులు లేని లాగ్రాంజ్ పాయింట్ 1లో ప్రవేశపెట్టి.. సూర్యుడి వాతావరణాన్ని అధ్యయనం చేస్తుంది. ఆదిత్య ఎల్1లో అత్యంత అధునాతన పరికరాలు ఉన్నాయి. ఇవి వివిధ ఫ్రీక్వెన్సీల్లో సౌర జ్వాలలను అధ్యయనం చేస్తాయి. నియో అల్ట్రా-వయోలెట్ శ్రేణిలోని 11 వేవ్ బ్యాండ్‌లో హై రిజల్యూషన్ చిత్రాలను తీస్తుంది.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్
అకాడమీ, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

మజ్‌గావ్ డాక్‌యార్డ్‌లో..

ముంబైలోని మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** చీఫ్ మేనేజర్ సెక్యూరిటీ, సీనియర్ ఆఫీసర్ సెక్యూరిటీ, సీనియర్ ఇంజినీర్
- **విభాగాలు:** సివిల్, ఎలక్ట్రికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 25
- **వెబ్‌సైట్:** https://mazagondock.in

ఐఐపీఈలో...

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** జూనియర్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్
- **విభాగాలు:** మెకానికల్, కెమికల్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీలో ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 31
- **వెబ్‌సైట్:** https://iipe.ac.in

ఐఐటీలో ప్రవేశాలు..

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎంటెక్), మాస్టర్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (ఎంపీపీ)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 21
- **వెబ్‌సైట్:** https://www.iittp.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్-డి, హైకోర్టు : జనరల్ నాలెడ్జ్, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గ్రూప్స్, గ్రూప్ -డి ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్

మనిషి కిడ్నీలో ఏర్పడే రాళ్లలో అధికంగా ఉండేది?

1. **ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?**
   1. సోడియం కార్బోనేట్
   2. లాక్టరిక్ ఆమ్లం
   3. అసిటిక్ ఆమ్లం
   4. బెంజోయిక్ ఆమ్లం
2. **కింది దేనిలో చర్మం శ్వాస క్రియకు ఉపయోగపడుతుంది ?**
   1. బొద్దింక 2. కప్ప
   3. సొర చేప 4. తిమింగలం
3. **క్లోరోఫిల్‌లో ఉన్న మెటాలిక్ అయాన్ ఏది?**
   1. మెగ్నీషియం 2. ఇనుము
   3. జింకు 4. కోబాల్ట్
4. **'కణాల ఆత్మహత్య' అని వేటిని అంటారు?**
   1. లైజోజోమ్స్ 2. రైబోజోమ్స్
   3. న్యూక్లియోజోమ్స్ 4. గోల్‌గీ బాడి
5. **కుళ్లిన సేంద్రీయ పదార్థం కోనిఫెరస్ అడవీ నేలలో ఉండేది?**
   1. A హారైజను 2. B హారైజను
   3. C హారైజను 4. O హారైజను
6. **నీటి ఉపరితలం మీద ఏర్పడిన అలలు దేనికి ఉదాహరణ?**
   1. తిర్యక్ అలలు 2. దీర్ఘ అలలు
   3. స్థిర అలలు 4. పురోగామి అలలు
7. **టైఫాయిడ్ వల్ల శరీరంలో ఏ భాగం ప్రభావితమవుతుంది?**
   1. గుండె 2. గొంతు
   3. పేగు 4. ఊపిరితిత్తులు
8. **కింది వాటిలో ఏది వంటగదిలో బేకింగ్ పౌడర్‌గా వాడేది?**
   1. సోడియం బైకార్బోనేట్
   2. పొటాషియం నైట్రేట్
   3. సోడియం క్లోరైడ్
   4. సోడియం కార్బోనేట్
9. **ఓజోన్ పొర తగ్గుదలకు కారణమైన వాయువు?**
   1. క్లోరోఫ్లోరో కార్బన్
   2. కార్బన్ మోనాక్సైడ్
   3. కార్బన్ డై ఆక్సైడ్
   4. నైట్రస్ ఆక్సైడ్
10. **వైమానికుడు నడిపే మొదటి హెలికాప్టర్‌ను కనుగొన్నది?**
    1. ఎడిసన్ 2. హిల్లర్
    3. లారెన్స్ 4. కోర్ను
11. **బాయిల్స్ సూత్రం వేటి మధ్య సంబంధానికి చెందినది?**
    1. పరిమాణం, సాంద్రత
    2. పీడనం, పరిమాణం
    3. పీడనం, ఉష్ణోగ్రత
    4. పరిమాణం, ఉష్ణోగ్రత
12. **గంధకాన్ని రబ్బర్‌తో కలిపి వేడి చేయడాన్ని ఏమంటారు?**
    1. గాల్వనైజేషన్ 2. సల్ఫోనేషన్
    3. వల్కనైజేషన్ 4. బేనిమిరైజేషన్
13. **ఎయిడ్స్‌ని ఏ సంవత్సరంలో కనుగొన్నారు?**
    1. 1980 2. 1981
    3. 1982 3. 1983
14. **పాలు దేని కొల్లాయిడ్ ద్రావణం?**
    1. కొవ్వులో నీరు విక్షేపణ చెందగా ఏర్పడినది
    2. నీటిలో కొవ్వు విక్షేపణ చెందడం వల్ల ఏర్పడినది
    3. కొవ్వులో మాంసకృత్తులు విక్షేపణ చెందగా ఏర్పడినది
    4. మాంసకృత్తుల్లో కొవ్వు విక్షేపణ చెందగా ఏర్పడినది
15. **ఆడియో టేపులు దేనితో పూతపూసి ఉంటాయి?**
    1. అల్యూమినియం ఆక్సైడ్
    2. సిల్వర్ అయోడైడ్
    3. ఫెర్రిక్ ఆక్సైడ్
    4. పొటాషియం నైట్రేట్
16. **కింది వాటిని జతపరచండి.**
    ఎ. అనిమోమీటర్ 1. అధిక ఉష్ణోగ్రత
    బి. టాకోమీటర్ 2. యంత్ర సామర్థ్యం
    సి. పైరోమీటర్ 3. భ్రమణ వేగం
    డి. డైనమోమీటర్ 4. ద్రవ వేగం
    1. ఎ-2, బి-1, సి-3, డి-4
    2. ఎ-3, బి-4, సి-2, డి-1
    3. ఎ-4, బి-3, సి-1, డి-2
    4. ఎ-4, బి-3, సి-2, డి-1
17. **మనం జీవించడానికి దోహదపడే ఆక్సిజన్ కిరణజ్య సంయోగక్రియ ద్వారా ఏర్పడుతుంది. ఇది దేని నుంచి వస్తుంది?**
    1. కార్బన్ డై ఆక్సైడ్
    2. భూమి నుంచి గ్రహించిన కార్బోనేట్
    3. ఖనిజ కారకాల ఆక్సైడ్స్
    4. నీరు
18. **సముద్ర మట్టానికి పైకున్న ఎత్తును కొలిచే సాధనం?**
    1. హిస్సో మీటర్ 2. లాక్టో మీటర్
    3. హైగ్రో మీటర్ 4. హైడ్రో మీటర్
19. **శిలల మీద పెరిగే మొక్కలను ఏమంటారు?**
    1. లితోఫైట్స్ 2. ఎరిమోఫైట్స్
    3. చారోఫైట్స్ 4. ఆక్సిలోఫైట్స్
20. **హైడ్రోజన్ బాంబులో ఉండే సూత్రం?**
    1. అణు సంశీనం 2. అణు విచ్ఛిత్తి
    3. పై రెండు 4. పై రెండు కావు
21. **నీటి లోపలి ధ్వని తరంగాలను కొలిచే సాధనం?**
    1. హైడ్రోఫోన్ 2. జైరోస్కోప్
    3. ఎపిటియుస్కోప్ 4. ఫొటోమీటర్
22. **కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?**
    1. పీయూష గ్రంథి
    2. అడ్రినల్ గ్రంథి
    3. పాంక్రియాస్ 4. ఓవరీ
23. **కంటిలో ఏ కణాల రంగులు వ్యత్యాసాన్ని గుర్తిస్తాయి?**
    1. రాడ్స్ 2. కోన్స్
    3. కార్నియా 4. పైవేవీ కావు
24. **శిశువు లింగ నిర్ధారణ ఎప్పుడు తెలుసుకొనవచ్చు?**
    1. స్పెర్మ్ ప్రవేశ సమయం
    2. ఓవమ్ ఫలదీకరణ
    3. గర్భధారణ జరిగిన ఆరు నుంచి ఏడు వారాల సమయం
    4. మూడో నెల గర్భధారణ సమయం
25. **మనిషి కిడ్నీలో ఏర్పడే రాళ్లలో అధికంగా ఉండేది?**
    1. కాల్షియం ఆక్సలేట్
    2. సోడియం ఎసిటేట్
    3. మెగ్నీషియం సల్ఫేట్
    4. కాల్షియం
26. **మానవ శరీరంలోని ఏ భాగంలో లింఫోసైట్ కణాలు ఏర్పడుతాయి?**
    1. కాలేయం 2. పొడవైన ఎముక
    3. క్లోమం 4. ప్లీహం
27. **శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం?**
    1. ఇనుము 2. కార్బన్
    3. సిలికాన్ 4. సోడియం
28. **విద్యుత్ ఫ్యూజ్ తీగలో వాడే పదార్థంలో ఉండవలసిన గుణం?**
    1. అధిక నిరోధకత
    2. అల్ప నిరోధకత
    3. అల్ప ద్రవీభవన స్థానం
    4. అధిక ద్రవీభవన స్థానం
29. **దగ్గరి వస్తువులను చూడలేకపోవడాన్ని వేటి ద్వారా సరిచేయవచ్చు?**
    1. పుటాకార కటకం ద్వారా
    2. కుంభాకార కటకం ద్వారా
    3. పుటాకార - కుంభాకార కటకం ద్వారా
    4. కుంభాకార- పుటాకార కటకం ద్వారా
30. **లేజర్ ఆధార శాస్త్రీయ సూత్రాలను మొదట వెల్లడించింది?**
    1. చార్లెస్ డార్విన్
    2. చార్లెస్ టావెన్స్
    3. చార్లెస్ బాబేజీ
    4. క్రిస్టియన్ హైజిన్స్
31. **డాప్లర్ ఎఫెక్ట్‌కి దేనితో సంబంధం ఉంది?**
    1. ధ్వని 2. కాంతి
    3. అయస్కాంత శక్తి
    4. ఎలక్ట్రో మేగ్నెటిక్ ఇండక్షన్
32. **ఆవర్తన పట్టిక స్థాపకుడైన డి.ఐ. మొండలీప్ ఏ దేశానికి చెందినవారు?**
    1. రష్యన్ రసాయన శాస్త్రవేత్త
    2. బ్రిటిష్ భౌతిక శాస్త్రవేత్త
    3. అమెరికన్ జీవ శాస్త్రవేత్త
    4. జర్మన్ పర్యావరణ శాస్త్రవేత్త
33. **మానవ శరీరంలోని ఏ భాగానికి క్షయ వ్యాధి హాని కలిగిస్తుంది?**
    1. ఊపిరితిత్తులు
    2. మూత్రపిండాలు
    3. కళ్లు 4. చెవులు
34. **పొట్టలోని లోపలి భాగాన్ని పరీక్షించడానికి డాక్టర్లు ఎండోస్కోప్‌ను వాడుతారు. ఇది ఏ సూత్రం మీద పనిచేస్తుంది?**
    1. కాంతి పరివర్తన
    2. కాంతి విస్తరణ
    3. కాంతి వక్రీభవనం
    4. పూర్తిగా అంతర్గత కాంతి పరివర్తన
35. **క్రోనో మీటర్‌ను కనుగొన్నది?**
    1. జాన్ హరిసన్ 2. ఫాకాల్ట్
    3. మాలెట్ 4. పాల్సన్
36. **వెల్లులి శాస్త్రీయ నామం?**
    1. గీటిస్ వినిఫెర
    2. ఏలియం నట్టివమ్
    3. సిట్రస్ లైమస్
    4. బ్రాసిక ఒలెరేసియ
37. **మొదటి యాంత్రిక కంప్యూటర్‌ను 1642లో తయారు చేసింది?**
    1. పాస్కల్ 2. చార్లెస్ బాబేజీ
    3. హవార్డ్ అకీస్ 4. జె.పి. ఎస్పర్ట్
38. **అరటిపండు ఏ విటమిన్‌కు చక్కటి వనరు?**
    1. ఎ 2. బి
    3. సి 4. డి
39. **పుట్టగొడుగులు ఏ జీవరాశికి చెందినవి?**
    1. ఆల్గే 2. ఫారెన్స్
    3. ఫంగి 4. లీచెన్స్
40. **యూనివర్సల్ లా ఆఫ్ గ్రావిటేషన్‌ను కనిపెట్టిన వ్యక్తి?**
    1. కెప్లర్ 2. గెలీలియో
    3. న్యూటన్ 4. కోపర్నికస్
41. **క్షారభూమి మీద పెరిగే చెట్లను ఏమంటారు?**
    1. హాలోఫైట్స్ 2. హైడ్రోఫైట్స్
    3. మెసోఫైట్స్ 4. థాలోఫైట్స్
42. **విమానం సూపర్‌సానిక్ వేగాన్ని దేని ద్వారా ప్రకటిస్తారు?**
    1. మాచ్ నంబర్ 2. డెసిబుల్
    3. హార్జజ్ 4. పైవేవీ కాదు

సమాధానాలు

14	2. 2	3.1	4.1	5.4
6.1	7.3	8.1	9.1	10.4
11.2	12.3	13.2	14.2	15.3
16.3	17.4	18.1	19.1	20.3
21.1	22.3	23.2	24.3	25.1
26.4	27.3	28.3	29.2	30.4
31.1	32.1	33.1	34.4	35.1
36.2	37.1	38.2	39.3	40.3
41.1	42.1			

1. **జాతీయ విపత్తు నివారణ అథారిటీ చైర్మన్ ఎవరు?**
   1. రాష్ట్రపతి 2. ఉపరాష్ట్రపతి
   3. ప్రధానమంత్రి
   4. కేంద్ర హోంమంత్రి
2. **జాతీయ విపత్తు నిర్వహణ ఏ మంత్రిత్వ శాఖలో ఉంది?**
   1. హోం మంత్రిత్వ శాఖ
   2. వ్యవసాయ శాఖ
   3. పరిశ్రమల శాఖ
   4. పర్యావరణ శాఖ
3. **జాతీయ విపత్తు కార్యనిర్వాహక కమిటీ పదవీ రీత్యా చైర్మన్ ఎవరు?**
   1. కేంద్ర హోం మంత్రి
   2. కేంద్ర వ్యవసాయ కార్యదర్శి
   3. కేంద్ర హోం శాఖ కార్యదర్శి
   4. కేబినెట్ కార్యదర్శి
4. **జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీలోని సభ్యుల సంఖ్య?**
   1. 12 2. 9
   3. 19 4. 8
5. **జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ సభ్యుల సంఖ్య?**
   1. 7 2. 8 3. 9 4. 10
6. **పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా అమల్లోకి వచ్చింది?**
   1. 72వ రాజ్యాంగ సవరణ
   2. 73వ రాజ్యాంగ సవరణ
   3. 75వ రాజ్యాంగ సవరణ
   4. 64వ రాజ్యాంగ సవరణ
7. **విపత్తు నిర్వహణ విభాగం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నుంచి కేంద్ర హోం (గృహ) వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోకి ఎప్పుడు వచ్చింది?**
   1. 2001 2. 2002
   3. 2003 4. 2005
8. **ఐక్యరాజ్య సమితి ఏ దశాబ్దాన్ని అంతర్జాతీయ విపత్తుల తగ్గింపు దశాబ్దంగా ప్రకటించింది?**
   1. 1980వ దశాబ్దం
   2. 2000వ దశాద్దం
   3. 1990వ దశాద్దం
   4. 2010వ దశాబ్దం
9. **హ్యోగో కార్యచట్రం ఎప్పటి నుంచి ఎప్పటి వరకు అమల్లో ఉంది?**
   1. 2000-2010
   2. 2003-2013
   3. 2005-2015
   4. 2006-2016
10. **వేగంగా సంభవించే విపత్తు**
    1. భూకంపనం
    2. మెరుపు వరద
    3. రసాయన ప్రమాదం
    4. పైవన్నీ
11. **భూ